www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 10, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

## భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్ష

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 09:

కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పేదల పక్షాన ఉంటుందని మరోసారి రుజువు చేసిందని, కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీ గణేష్ అన్నారు. టిపిసిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... భవిష్యత్తులో మరెన్నో పదవులు పొంది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దండోరా పాలమూరు జిల్లా

# నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా గంగారం భీమ్ రాజు మాదిగ

- తెలంగాణ దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడిగా ఎన్నికైన తుంగ శ్యామ్ మాదిగ
- దండోరా సంఘంలో ఎన్నికైన వారికి మీసాల రామన్న చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 9:

బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా తెలంగాణ రాష్ట్ర దండోరా సంఘం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలంగాణ దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. సోమవారం జడ్చర్ల పట్టణ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మీసాల రామన్న మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే అధికారాన్ని సుప్రీంకోర్టు కల్పించిందని, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేసి, విద్య ఉద్యోగ మిగతా 2లో..



# లీఫ్ ఆర్ట్‌తో గణేశుడి ప్రతిమ





## ప్రభుత్వ ఉపాధ్యాయురాలి వినూత్న ప్రతిభ

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్) -సెప్టెంబర్ 09:

గత రెండు రోజులుగా గణపతి నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. అందరు కూడా విఘ్నలు తొలిగి విజయపదాన నడవాలని గణపతిని పూజిస్తుంటారు. ఈ నవ రాత్రులు గణేష్ భక్తులు విభిన్న రూప ల్లో కొలుస్తుంటారు. పూజిస్తుంటారు. అలా గే విద్యబుద్ధులు నేర్పే హనుమకొండకు చెందిన చిగురు మాలతి ప్రస్తుతం తొర్రూర్‌లోని మైనార్టీ మిగతా 2లో..





నేటి ఫోకస్ న్యూస్
మంగళవారం 10, సెప్టెంబర్ 2024

## లంబోదర వినాయకుడిపై
# ఏపీ ప్రభుత్వ చానల్లపర్వం..





- చట్టం మన చుట్టం కాదు..
- హిందూ దేవుళ్ళపై వసూళ్లు మానుకోవాలి
- విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్యాంసుందర్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 9:**

లంబోదర విఘ్నేశ్వరుడుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెూం శాఖ తీరుపై తెలంగాణ విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్యాంసుందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విఘ్నేశ్వరుల కొలతను బట్టి చానళ్లను వసూలు చేస్తున్నారని, అదేవిధంగా మైకులు పెడితే దానికి కూడా సపరేటుగా వసూల్ చెల్లించాలని ఉక్కు %శీ% జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. హిందువులందరూ ఈ పండగ పేరుతో ఒక్కటి కావాలని బాలగంగాధర్ తిలక్ స్థాపించిన ఈ పండగ అన్నారు. మన దేవుడిని మనం పూజిస్తే ప్రభుత్వానికి ఎందుకు చాలన్ కట్టాలన్నారు. ముఖ్యమంత్రినీ అడిగి మాట్లాడుతున్నావా లేకుంటే నీవే చెప్తున్నావా హెూం మంత్రి ఇది ఇస్లామిక్ దేశమా.... ఇంగ్లాండ్ దేశమా... ఆదేశాలలో కూడా మన విగ్రహాలకు చాలాన్లు కట్టాల్సిన అవసరం లేదన్నారు. మరి మీరు కొత్తగా తీసుకొచ్చిన రూల్ ఏదైతే ఉందో అది అసెంబ్లీలో, పార్లమెంటులో గాని పాస్ చేయండి అన్నారు. వినాయకుని విగ్రహాల పేరు మీద ముందు డబ్బు ప్రజల నుండి తీసుకునేటప్పుడు చట్టం తయారు చేయాలనే విషయం మీకు తెలియదా హెూమ్ మంత్రి అని ప్రశ్నించాడు. దేవునికి టాక్స్ కట్టడం ఏంటండీ బ్రిటిష్ వాళ్లు కూడా ఆ విధంగా మన దగ్గర వసూలు చేయలేదన్నారు. హిందువులంతా ఒక్కటని మర్చిపోయారా అన్నారు. హిందువులంతా ఓటేస్తేనే ప్రభుత్వం గద్దెపై కూర్చున్నది మర్చిపోయారన్నారు. ప్రభుత్వం మా చేతిలో ఉంది కదా మేము ఏం చేసినా సరిపోతదిలే అన్నట్లుగా మాట్లాడటం చాలా సిగ్గుచేటు ఉందని ఆయన మండిపడ్డారు. దేవుని దగ్గర మైకు పెడితే డబ్బులు... దేవుడు హైట్ ను బట్టి డబ్బులు ఏమిటది హెూం మంత్రి సూటిగా ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రభుత్వం, చట్టం మా చేతుల్లో ఉందని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తే మీ సీటు ఎంతో కాలం ఉండదన్నారు. వెంటనే మీ యొక్క గణేష్ మండపాలు, మైకులపై, విగ్రహాలపై మీరు విధించబోయే పనులను తక్షణమే విరవించుకోవాలని తెలిపారు. చంద్రబాబు నాయుడుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వంద సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పంపిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు సిథం శెట్టి శ్యాంసుందర్, శ్రీనివాస శర్మ, జూలూరు సత్యనారాయణ, విశ్వహిందూ పరిషత్ ట్రెజరర్ శ్రీకాంత్ తెలిపారు.

# పేదల పొట్ట కొడుతున్న రేవంత్ సర్కార్..

- హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..
- ముఖ్యమంత్రి సోదరుడికి ఒక న్యాయం..పేదోడికి మరో న్యాయమా?
- రామోజీ ఫిలిం సిటీలోని అక్రమ నిర్మాణాల్ని కూల్చే దమ్ము రేవంత్ రెడ్డికి ఉన్నదా?
- టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఎర్ర నాసర్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 9:**



హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ పేదల పొట్ట కొడుతుందని పేదోడికి ఒక లెక్క నీ.. నీ కుటుంబ సభ్యులకు మరో లెక్క నా అని అమ్రాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎర్ర నాజర్ అన్నారు. సోమవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ....హైడ్రా పేరుతో సొంత సోదరుడికి నోటీసులిచ్చి, పేదలకు మాత్రం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూలుస్తున్నారని మండిపడ్డారు. సొంత సోదరుడికి ఒక న్యాయం, పేదోడికి మరో న్యాయమా...? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రెండు వేళ ఎకరాల్లో నిర్మించిన రామోజీ ఫిలిం సిటీలోనీ అక్రమ కట్టడాలను వెంటనే కూల్చాలన్నారు. పేదల ఉసురులో రేవంత్ సర్కార్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. తక్షణమే పేదల ఇండ్ల అక్రమ కూల్చివేతలు ఆపాలన్నారు.

ఏం తప్పు చేశారు ఈ పేద ప్రజలన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపియడమా...?

దాని పక్కనే ఆనుకొని విల్లాస్ ఉన్నాయి కదా.

వాటిని ఎందుకు కూలగొట్టడం లేదు...?

వాళ్ల ఉసురు ఊరికే పోదు.

అభివృద్ధి కోసం గెలిపించుకున్నారు. కానీ ఈ తెలంగాణాలో పేద ప్రజలను ఆగం చేస్తాడని అనుకోలేదన్నారు.

ఎవరి పాలైపోయింది తెలంగాణ...?

ఏ దారిని చూస్తుంది తెలంగాణ...?

సంక్షేమం ఏది ఈ తెలంగాణలో...

న్యాయం ఏది ఈ తెలంగాణలో..

అయిపోయిందా తెలంగాణ...

ఢిల్లీ వాళ్ల చేతులు ఆట బొమ్మలా మారింది తెలంగాణ...

పుత్తడి బొమ్మ లాగా ఉన్నాయి తెలంగాణ...

రాతి బొమ్మలాగా మార్చేశారు...

సంస్కృతి సాంప్రదాయాలు ఉన్న మన సంపద తెలంగాణ...

ఒకరు పట్ల ఒకరు గౌరవించుకునే మన తెలంగాణ....

మూడు ముక్కలైపోయింది మన తెలంగాణ...

ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో అర్థం కావడం లేదు ఈ పేద ప్రజలకు...

ఏవి మీ సంక్షేమ పథకాలు..

అసలు అమలులో ఉన్నాయా?

ఆలోచించండి తెలంగాణ ప్రజలారా... రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి తీరుతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అమ్రాబాద్ మండలం యూత్ ఉపాధ్యక్షుడు కే,జగన్మోహన్ మాధవానిపల్లి గ్రామ యూత్ ప్రెసిడెంట్ కే లక్ష్మణ్, చెట్టు కింద రాజు, తదితరులు పాల్గొన్నారు.



## లీఫ్ ఆర్ట్తో గణపతి ప్రతిమ

(మొదటిపేజీ తరువాయి..)



గురుకులంలో ఆర్ట్ టీచర్గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు లీఫ్ ఆర్ట్పై గణపతి బొమ్మను నేర్పిస్తూ అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆర్ట్ టీచర్ చిగురు మాలతీని పాఠశాల ప్రిన్సిపాల్ పి వనజ,తోటి ఉపాధ్యాయులు అభినందించారు. లీఫ్ ఆర్ట్ అనేది అరు దైన విద్య, ఆ విద్యను విద్యార్థులకు అందించడం గొప్ప ఆలోచన అన్నారు. అందులో విద్యార్థులకు విద్య, బుద్ధి, జ్ఞానం ప్రసాదించే గణపతి బొమ్మతో ప్రారంభిం చి నేర్పించడం అందరు స్వాగతిస్తున్నారు. మిగత ఆర్ట్ టీచర్స్ సైతం లీఫ్ ఆర్ట్ లో మేల్ ఆర్టిస్టులు (పురుషులు) ఎక్కువగా రాష్ట్రంలో ఉన్నారని, ఫిమేల్ లీఫ్ ఆర్టిస్టులు (మహిళ) దేశంలోనే చాల అరుధగా ఉన్నారని తెలిపారు.



## తెలంగాణ దండోరా పాలమూరు జిల్లా
# నూతన కమిటీ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి..)

రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని ఆయన అన్నారు. సమావేశం అనంతరం తెలంగాణ దండోరా కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. మహబూబ్ నగర్ (పాలమూరు) జిల్లా అధ్యక్షుడిగా గంగారం భీమ్ రాజ్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనుపాటి మహేష్ మాదిగ, తెలంగాణ దండోరా యువసేన రాష్ట్ర అధ్యక్షుడు తుంగ శ్యామ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడుగా సత్తెర్యపు రాజు మాదిగ,నాయకులు కృష్ణయ్య, మధు, నరేష్, సురేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారికి మీసాల రామన్న కండువా కప్పి, నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతటి గోపి మాదిగ లతో పాటు మరి కొంతమంది పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో 19 ఏళ్లుగా వినాయకుడికి సేవ చేస్తున్న ముస్లీం యువకుడు

ఫోకస్ న్యూస్ సెప్టెంబర్:09

హైదరాబాద్‌లో 19 ఏళ్లుగా వినాయకుడికి సేవ చేస్తున్న ముస్లీం యువకుడుమత సామరస్యాన్ని చాటే ఘటనలు చాలా చోట్ల చూస్తుంటాం. హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ సిద్ధిఖీ అనే ముస్లీం యువకుడు.. 19 ఏళ్లుగా రాంనగర్‌లో ప్రతి ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాడు. వృత్తి రీత్యా ఫారిన్‌లో ఉంటానని, ప్రతి ఏడాది మూడు నెలల ముందే వచ్చి.. ఈ ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేసుకుంటానని సిద్ధిఖీ చెబుతున్నాడు చిన్నతనంలో గణేషుడి వల్ల మంచి జరగడంతో.. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ఈ ఉత్సవాలను జరుపుకుంటున్నామని అంటున్నాడు.

# ఉపాధ్యాయుడు సమాజ మార్గదర్శి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




ఉపాధ్యాయుడు సమాజంలో ఉన్నతమైన విలువలను నేర్పే మార్గదర్శి అని వనపర్తి జిల్లా రంగస్థల కళాకారుల సంఘం నాయకులు ఉమామహేశ్ సర్వారెడ్డి అన్నారు. స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను సోమవారం పెబ్బేరులో జిల్లా కళాకారుల సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని తమ జీవిత కాలంలో ఎంతో మందిని తీర్చి దిద్ది జ్ఞానవంతులుగా చేస్తారని అలా ఉత్తమ సేవలందించిన వారికి మంచి గుర్తింపుతోపాటు అవార్డులు లభిస్తాయని అన్నారు. శంకర్ గౌడ్ విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడమే కాక వారిలో నైతికవిలువలను పెంపొందించే దిశలో కృషి చేశారని కొనియాడారు. కళాకారులు శంకర్ గౌడ్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో పెద్దికోట్ల వెంకటేశ్వర్లు, విజయ్, ఈశ్వర్ రెడ్డి,విష్ణు,శివరాం,వెంకటేశ్వర్లు,బండారు శ్రీనివాస్ బైరోజు చంద్ర శేఖర్,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని వివిధ వినాయక మండపాలను సందర్శించిన కార్పొరేటర్**

**119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**



ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ సెప్టెంబర్ 09:

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని వివిధ వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేసిన, అనంతరం అన్నదాన కార్యక్రమాలను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. హస్మంత్ పెట్ మెయిన్ రోడ్ లోని కుమ్మరి బాలరాజు గణేష్ మండపాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, హస్మంత్ పేట్ లోని ఎస్సీ బస్తీలో గడ్డం నర్సింగరావు, బుర్రి యాదగిరి, అరుణ్, మహేందర్, కుమార్ ల ఆధ్వర్యంలో, మరియు సాయిబాబా గుడి మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమనికి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, చందు యాదవ్, రాజు గౌడ్, ఆనంద్ యాదవ్, కృష్ణ యాదవ్, వెంకట్ యాదవ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దంసలాపురం వరద బాధితులకు మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు సెప్టెంబర్ 09:

ఇటీవల ఖమ్మం పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రాంతంలో తీవ్రంగా దంసలాపురం కాలనీలో ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోవడంతో తినటానికి తిండి లేక ఉండటానికి వీలు లేక అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. సోమవారం నాడు మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 పైగా ఫుడ్ ప్యాకెట్స్ మరియు 150 వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ అధినేత మాగి ముఖేష్, మాగి సత్యం,పొడపాటి నాగేశ్వరరావు, పొడపాటి వినయ్,కుక్కమూడి రోహిత్,నిమ్మ తోట



రాజేష్,బీరెల్లి కార్తీక్, దారెల్లి జోసఫ్,గట్టి గుండె రజిని, పొడపాటి జయమ్మ,దారెల్లి భాగ్యమ్మ,మాగి మార్తమ్మ,పొడపాటి దేవకరణ, అందోసు బుచ్చమ్మ, వంగూరి బసవమ్మ,దారెల్లి జయమ్మ, బోయిన ఆదిలక్ష్మి, మాగి ప్రశాంతి, మాగి యశ్వంత్,గట్టిగుండె విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల, కళాశాలకు తాళం

**-అద్దె చెల్లించలేదని భవన యజమాని తాళం వేసుకున్న వైనం.**

**-విద్యార్థులు లోపల, ఉపాధ్యాయులు వెలుపల.**

**-ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి శివారులోని నాగవరం తండా సమీపంలో ఉన్న గురుకుల పాఠశాల అద్దె చెల్లించలేదని భవన యజమాని అనుజ్ఞారెడ్డి సోమవారం తాళం వేసి సిబ్బంది విధులను అడ్డుకున్నారు. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న మేరకు అద్దె చెల్లించడం లేదని ప్రభుత్వ తీరుపై ఆయన అసహనం వ్యక్తం



చేశారు. ఈ సందర్భంగా పాఠశాలతో పాటు కళాశాలకు వెళ్లేందుకు ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, సిబ్బంది ఉదయం విధులకు హాజరయ్యేందుకు వెళ్లగా అప్పటికే గేటుకు తాళం వేయడంతో వారు లోపలికి వెళ్లలేక గేటు బయట నిరీక్షించారు. ఈ పరిణామంతో ఉపాధ్యాయులు పాఠశాల, కళాశాలలో నిరీక్షిస్తుండగా, ఉపాధ్యాయ అధ్యాపక బృందం గేటు బయట వేచి ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.



# పెద్దమందడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డి

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి ఎస్ఐగా యుగంధర్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సిసిఎస్ లో ఎస్సైగా విధులు నిర్వహించిన యుగంధర్ రెడ్డి బదిలీపై పెద్దమందడి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శివకుమార్ సిసిఎస్ కు బదిలీ అయ్యారు.

# గణపతి పూజలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన శివకుమార్

కొడకండ్ల(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 09



మండలం కేంద్రం లోని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రేగుల గ్రామంలో గణేష్ విగ్రహాల కమిటీ సభ్యులకు కు కాంగ్రెస్ పార్టీ తరఫున కానుకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమజ్జనం వరకు గణనాధుని భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలి

## నియోజకవర్గంలోనీ వివిధ వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 09:

ప్రజలు అందరూ గణేష్ నవరాత్రి ఉత్సవలో పాల్గొని, ఆ వినాయకుని కృపకు పాత్రులు కావాలని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. సోమవారం నాడు నియోజకవర్గం 6వ వార్డులోని నందమూరి నగర్ లో వినాయక మండపాలని దర్శించుకున్నారు. అక్కడ మహిళలలతో మాట్లాడి స్థానిక పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పండుగను ఘనంగా జరుపుకోవడం కోసం రేవంత్ ప్రభుత్వం మండపాలకు ఉచిత విద్యుత్ ను ఇస్తున్నారని, ఆలయాలను అందంగా ముస్తాబు చేసుకొని, నిమజ్జనం వరకు భక్తిశ్రద్ధలతో గణనాధుని పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎన్ఎస్ఈఓ నాయకుడు అరుణ్ రెడ్డి, లిఖేష్, తరుణ్, శరత్ పాల్గొన్నారు.



# పిసిసి నూతన అధ్యక్షుడి గా నియమితులైన మహేష్ గౌడ్‌లకు హార్ధిక శుభాకాంక్షలు

## భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలి

కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపిసిసి నూతన అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రజా జీవితంలో కొనసాగాలని పార్టీకి, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నట్లు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి, సిరాజ్, షకీబ్ తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ పోలీస్ సార్

## పసికందు కిడ్నాప్ సుఖాంతం

వరంగల్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 09

రెండు రోజుల క్రితం వరంగల్ సికేఎం హాస్పిటల్లో పసికందు కిడ్నాప్ సుఖాంతం..ఇంతేజారుగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసును సీరియస్ గా తీసుకున్న వరంగల్ పోలీసులు..కిడ్నాప్ జరిగిన 48 గంటల్లో కేసును చేదించి నిందితురాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు.ప్రస్తుతం శిశువును ఆరోగ్య పరీక్షల నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించిన ఇంతేజారి గంజ్ పోలీసులు..

# అంకితభావంతో పనిచేసి పేరు తెచ్చుకోవాలి



తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 09

ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసినా అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని చిట్యాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గుంటుక యాకయ్య అన్నారు.తొర్రూరు ఎంపీపీఎస్ హెచ్ఎం గుంటుక యాకయ్య పదోన్నతి పై చిట్యాల ఎంపీపీఎస్ హెచ్ ఎంగా వెళ్లగా సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం యాకయ్య పాఠశాలకు గుర్తింపుగా ఎలక్ట్రికల్ బెల్ బహుకరించారు.పాఠశాల హెచ్ఎం శారద అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో యాకయ్య మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు సహజమేనని, ఎక్కడ పని చేసినా ప్రజల గుండెల్లో నిలిచేలా విధి నిర్వహణ ఉండాలన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయల్, సిహెచ్ హైమావతి, రేణుక, రిజ్వానా, దర్గా హుస్సేన్ పాల్గొన్నారు.

# మహోన్నతుడు కాళోజి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 09



ప్రజా కవి కాళోజీ నారాయణరావు మహోన్నత వ్యక్తి అని తహసీల్దార్ వినోద్ కుమార్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కాళోజీ తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని.. తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా దానికి వ్యతిరేకంగా గొంతెత్తిన వ్యక్తి అని, జీవితాన్ని ప్రజల కోసం దారపోసిన మహోన్నతుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటారని అన్నారు. స్థానిక పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింగరావు కాళోజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.దాంతోపాటు మండలంలోని ఆయా పాఠశాలలో కాలోజీ జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ భాష సంస్కృతి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# కాళోజి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం





## తిరునగరి స్వాతి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పోలేపల్లి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 09

ప్రజాకవి కాళోజి జయంతి, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని పోలేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారునిగా,అవినీతిని అంతమొందించేందుకు హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి సాహితీరంగానికి చేసిన విశేష సేవలు మరువలేనివని, ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. అంతేకాకుండా ప్రజా శ్రేయస్సే జీవితంగా భావించిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులచే మధుర జ్ఞాపకంగా ఉండటానికి గాను ఒక ఆక్టివిటీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమా, సుమలత, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుడిమళ్ళ తరుణ్ కుటుంబానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అద్యక్షులు శ్రీనివాస్ పరామర్శ

**మహబూబాద్, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-సెప్టెంబర్ 09:**

గుడిమళ్ళ భద్రయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించి, తిండిగింజలు కూడా లేక పేదరికంతో సతమతమవుతున్న ఆ..కుటుంబపరిస్థితిని చూసి చలించిపోయి అప్పటికప్పుడు 25కేజీల బియ్యాన్ని తెప్పించి యూనియన్ పక్షాన అందజేశారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ వెంట దాడులనియంత్రణకమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమల్లు సహదేవ్, కురవి మండలఅద్యక్షులు గుంటి సురేష్, మండలప్రధానకార్యదర్శి ప్రమోద్ నాయక్, సీరోలు మండల ప్రధానకార్యదర్శి మద్ది వీరన్న, యూనియన్ బాద్యులు గండమాల అశోక్, రోశయ్య, ఆమెడ నాగరాజు, పిడమర్తి ఉపేందర్, కాకి వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, స్థానిక ప్రముఖులు దడిగల రవి, బూర్గుల కృష్ణ తదితరులున్నారు. ఎస్పీగారి దృష్టికి కుటుంబ పరిస్థితిని తీసుకెల్తాం. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కురవి మండల జర్నలిస్ట్ రోశయ్య ఈ కుటుంబ పరిస్థితిని తమ దృష్టికి తీసుకొని వచ్చారని, మన న్యూస్ వాట్సప్ గ్రూప్‌లో చూసి జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పెద్దమనుసుతో చిన్నారి తరుణ్‌కు, వారి కుటుంబానికి సహాయం చేసేందుకు మానవత్వంతో స్పందించారని ఎస్పీగారి దృష్టికి వీరి కుటుంబ పరిస్థితిని తీసుకవెల్తామన్నారు. తీవ్ర ఇబ్బందులలో ఉన్న ఈ.నిరుపేద దళితకుటుంబానికి దాతలు చేయూతనందించాలని జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు.



## అక్రమ లే అవుట్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏర్పాటు చేసిన అక్రమ లే అవుట్లు, బిల్డింగ్ అనుమతులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని తాళ్ళచెరువు నల్లచెరువు మర్రి కుంట చెరువులు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. అలాగే వాగులు నాళాలు కబ్జా అయ్యాయని వాటిపై హైదరాబాద్ హైడ్రా తరహాలో ఇక్కడ కూడా విచారణ చేసి అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేయాలని అలాగే చెరువులు వాగులు నాళాలలో అక్రమంగా వెంచర్లు చేసిన వాటిని గుర్తించి ప్లాట్ల రాళ్లు తొలగించాలని సూచించారు. వనపర్తి మున్సిపాలిటీలో టౌన్ ప్లానర్స్ అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వానికి కోట్లాది ఆదాయాన్ని గండి కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు గంధం సుమన్ గౌనిగాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్ ప్రమోద్ పాల్గొన్నారు.





# కమిట్‌మెంట్ ఉన్న ఉపాధ్యాయ నాయకుడు గూడూరి షద్రక్

- గూడూరి షద్రక్ ఆధ్వర్యంలో 150 మంది ఉపాధ్యాయులు ఎస్‌టియు సంఘంలో చేరిక
- ఉపాధ్యాయులకు హక్కుల కొరకు కృషి చేస్తా: గూడూరి షద్రక్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 09:**



కష్టపడే వారికి సంఘంలో సముచితమైన స్థానం ఉంటుందని, గూడూరి షెద్రక్ మంచి కమిట్మెంట్ ఉన్న ఉపాధ్యాయ నాయకుడని, తను స్టేట్ టీచర్స్ యూనియన్ సంఘంలోకి రావడం ఎంతో సంతోషమని, స్టేట్ టీచర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇష్తాకారుద్దీన్ అన్నారు. సోమవారం గూడూరు షెద్రక్ తిరుమలగిరి మండలంలోని 150 మంది ఉపాధ్యాయులతో కలిసి ఎస్.టి.యు సంఘంలో జాయినింగ్ కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు షెద్రక్ మాట్లాడుతూ... గతంలో 21 సంవత్సరాలు క్రమశిక్షణ గల కార్యకర్తగా, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎంతో పోరాటం చేశానని, మధ్యలో 2 సంవత్సరాలు సంఘం వీడి టిఆర్టిఎఫ్ లో పనిచేయడం జరిగిందని అన్నారు. సోమవారం నాడు తిరుమలగిరి మండలంలోని 150 మంది ఉపాధ్యాయులతో కలిసి మళ్లీ సొంత గూటి సంఘం అయిన స్టేట్ టీచర్స్ యూనియన్ సంఘంలోకి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని తెలిపారు. టీచర్లకు రావలసిన హక్కులు, ప్రమోషన్స్ కొరకు కృషి చేస్తామని చెప్పారు. ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్తాకారుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ సుబ్బారావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి హబీబ్, ఎస్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్, రాష్ట్ర సహా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, మహమూద్ అలీ, మరియు సంఘ నాయకులు, సంఘంలో చేరిన గూడూరు షెద్రక్, నజుం మహమ్మద్, నజురుద్దీన్, ఆశీర్వాదం, హరినాథ్, మరియు 150 మంది టీచర్లను సంఘంలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనిది

- ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వందమంది ఉపాధ్యాయులకు సన్మానం
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రముఖత స్థానం కల్పిస్తుంది
- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్

**ఫోకస్ న్యూస్, కూకట్‌పల్లి**

**కంటోన్మెంట్-సెప్టెంబర్ 09:**

చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని, తల్లిదండ్రుల తర్వాత గురువే స్థానమని అలాగే గురువులను గౌరవించుకోవడం మన సంప్రదాయమాని, బండి రమేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవని పురస్కరించుకొని, సోమవారం కూకట్ పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూకట్ పల్లి మండల పరిధిలోని 100 మంది ఉపాధ్యాయులను శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో బండి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేటాయించినా 10 కోట్ల నిధుల్లో రెండు కోట్ల 30 లక్షల రూపాయలు పాఠశాల సౌకర్యాలకు ఏర్పట్ల కోసం కేటాయించడం జరిగిందాన్నారు. కూకట్ పల్లి మండల పరిధిలోని పలు స్కూళ్లలో సౌకర్యాలు అన్నిటిని, సందర్భంగా ఉపాధ్యాయులు బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించి ఆయన ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, మేకల రమేష్, శివ చౌదరి, అరుణ్, జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



